క్లుప్తంగా

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలన



మరికల్: ఎల్‌ఆర్‌ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న వారందరు తమ సమస్యను త్వరగా పరిష్కరించుకోవాలని ఆర్ఐ శ్రీశైలం అన్నారు. మండలంలోని శుక్రవారం కొన్ని ఎల్‌ఆర్‌ఎస్ సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు. మండలంలోని 3865 దరఖాస్తులు వచ్చాయని వీటి పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. అధికారులను సంప్రందించే ముందు ఒరిజనల్ డాక్యుమెంట్స్‌తో రావాలని ప్లాట్ యజమానులకు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



నారాయణపేట రూరల్: మండలంలోని సింగారంలో భవానీ మాత ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకం చేశారు. మహాలక్ష్మిగా అమ్మవారిని అలంకరించి, పుష్పార్చన, మహా మంగళహారతి నిర్వహించారు. మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. గ్రామపెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

మక్తల్: మండలంలోని కొండదొడ్డిలో శుక్రవారం గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయం, శివాలయం గోపురాలను దాతల సహకారంతో దాదాపు రూ.12 లక్షలతో నిర్మాణం చేపట్టారు. గ్రామస్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

ఇష్టారీతిగా విమర్శిస్తే సహించం

కోస్గి: రైతుల రుణమాఫీ పేరుతో బీఆర్‌ఎస్ నాయకులు చేపట్టిన ధర్నాలో సీఎం రేవంత్‌రెడ్డిని, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతి రెడ్డిని ఇష్టరీతిగా విమర్శలు చేశారని, ఇకపై ఇష్టరీతిగా విమర్శిస్తే సహించేది లేదని ఎన్‌ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోడంగల్ ధర్నాలో మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి చేసిన విమర్శలు సరికాదన్నారు. ఇకపై ముఖ్యమంత్రిని విమర్శిస్తే తగిన బుద్ధి చెబుతామన్నారు.

కృష్ణమ్మకు గంగాహారతి..



కృష్ణా: మండల కేంద్రంలోని కృష్ణానదికి శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని దర్మశాలకు చెందిన బ్రాహ్మణ సమాజం సభ్యులు గంగాహారతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సమాజం నాయకుడు అమర్‌కుమార్ దీక్షిత్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో కృష్ణమ్మ తల్లికి పూజలు చేయడం అనవాయితీ అని అన్నారు. అనంతరం పుష్కర ఘాట్‌లో శ్రమదానం నిర్వహించి, పరిసరాలు శుభ్రం చేశారు. కార్యక్రమంలో నారాయణభట్, ప్రఫుల్‌జోషి, అజిత్ దీక్షిత్, శక్తిసింగ్, శ్రీపాదభట్, నరసింహాచారి, గిరిష్‌జోషి, శ్రీకాంత చారి పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడులు

మక్తల్: పేకాట ఆడుతున్న సమాచారం తెలుసుకుని స్థావరాలపై శుక్రవారం రాత్రి పోలీసులు దాడులు చేసి ఇద్దరిని పట్టుకుని కేసున మోదు చేసినట్లు ఎస్ఐ భాగ్యలక్ష్మిరెడ్డి తెలిపారు. వారివద్ద నుంచి రెండు ద్విచక్రవాహనాల, రెండు సెల్‌పోన్లు, 3వేల నగదు స్వాధీనం చేసుకుని స్థానిక స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

కృష్ణాష్టమి వేడుకలకు ముస్తాబు

నారాయణపేట రూరల్: మండలంలోని లోకాయపల్లి వేణుగోపాలస్వామి ఆలయం కృష్ణాష్టమి వేడుకలకు ముస్తాబైంది. ఆలయానికి రంగులు వేసి అన్ని ఏర్పాట్లను చేపట్టారు. ఈ మేరకు ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు బాలప్పయాదవ్, నర్సింహులు మాట్లాడుతూ.. ఈ నెల 26న రాత్రి 12గంటలకు స్వామివారి డోలారోహణం, 27న ఉదయం 10గంటలకు గోపూజ, మధ్యాహ్నం భక్తులకు అన్నదానం, సాయంత్రం 5గంటలకు ఉట్టి కొట్టె కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.



గతుకుల రోడ్డుతో పాట్లు

- ప్రమాదభరితంగా మారిన ప్రధాన రహదారి
- వర్షాలతో దెబ్బతిన్నా.. మరమ్మతుకు నోచుకోని వైనం
- పట్టించుకోని ఆర్‌అండ్‌బీ అధికారులు



మద్దెల్‌బీడ్ శివారులో గుంతలు పడిన రోడ్డు



రోడ్లను అక్రమించిన కంప చెట్లు

దామరగిద్ద: వర్షాకాలంలో రోడ్లన్నీ ప్రమాదభరితంగా మారుతున్నా.. సంబంధిత ఆర్‌అండ్‌బీ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. ఏటా జంగిల్ కట్టింగ్, రోడ్ల మరమ్మతు వంటి నిర్వహణ చేపట్టాల్సి ఉన్నా ఎక్కడా కనిపించడం లేదు. దీనికితోడు రోడ్లకు ఇరువైపుల జంగిల్ కటింగ్ చేపట్టకపోవడంతో కంపచెట్లు రోడ్లను ఆక్రమిస్తున్నాయి. వాహనదారులు ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్న ఆర్‌అండ్‌బీ అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. మండల కేంద్రమైన దామరగిద్ద నుంచి నారాయణపేట వరకు 8కిలో మీటర్లు, మద్దూర్ వరకు 12కిలోమీటర్లు, కర్ణాటక సరిహద్దు గ్రామమైన కాన్‌కుర్తి వరకు పలుచోట్ల రోడ్లు ప్రమాదాభరితంగా మారాయి. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన టెండర్ వేశాం. త్వరలో రోడ్ల మరమ్మతు జంగిల్ కటింగ్ పూర్తి చేస్తామంటున్నా.. ఆచరణలో మాత్రం కనిపించడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్ల మరమ్మతు చేపట్టాలని కోరుతున్నారు.

ముళ్లకంప తొలగించాలి



రోడ్డు పక్కన ముళ్లకంపలు పెరిగి రోడ్లపైకి వాలాయి. నిత్యం బస్ డ్రైవింగ్‌తో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని విధులు నిర్వహిస్తున్నాం. రోడ్లపై గుంతలు పడి వాహన రాకపోకలకు ఇబ్బందుల పడుతున్నాం. ముళ్లపొదలు తొలగించి ఇబ్బందులు తొలగించాలి.

-కృష్ణ, ఆర్టీసీ డ్రైవర్, నారాయణపేట డిపో

పట్టించుకోవడం లేదు..



ఆర్‌అండ్‌బీ అధికారులు రోడ్ల నిర్మాణం చేపట్టిన తరువాత వాటి వైపు కన్నెత్తి చూడటం లేదు. రోడ్డు నిర్మించిన కాంట్రాక్టర్ అగ్రిమెంట్ ప్రకారం రెండేళ్లపాటు రోడ్డు నిర్వహణ చేపట్టాలి. ఏటా వర్షాకాలంలో రోడ్ల నిర్వహణ చేపట్టాల్సి ఉన్న అధికారులు పట్టించుకోవడం లేదు. గ్యాంగ్‌మెన్‌ల ద్వారా జంగల్ కంటింగ్, గుంతల పూడ్చివేత పనులు చేపట్టాలి.

- గవినోళ్ల శ్రీనివాస్, సామాజిక కార్యకర్త

పనులు చేపడతాం..

ప్రధాన రహదారులపై పలు చోట్ల జంగల్‌కటింగ్ చేపట్టాల్సి ఉంది. వర్షాకాలం ప్రారంభం కావడంతో ముళ్లకంప రోడ్లపైకి వాలాయి. ప్రమాదాల నివారణకు రోడ్డుపై వాలిన పొదలు తొలగించే పనులకు టెండర్ వేశాం. కాంట్రాక్టర్ సోమవారం నుంచి దామరగిద్ద కేజీబీవీ నుంచి మద్దూర్ వరకు పనులు చేపట్టనున్నారు.

- రాములు, డీఈ, నారాయణపేట

మహిళల రక్షణకు షీటీం



మాట్లాడుతున్న షీటీం సిబ్బంది

కోస్గి: మహిళలు, బాలికల రక్షణకు షీ టీం పనిచేస్తున్నాయని జిల్లా షీటీం పోలీసులు చెన్నయ్య, సమీనా అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మీర్జాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మూడ నమ్మకాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్, బ్యాడ్‌టచ్ తదితర అంశాలపై అవగాహన నిర్వహించారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ చదువుకునే వయస్సులో పెళ్లిళ్లు చేయడంతో చిన్నారుల జీవితాలు నాశనమవుతున్నాయని, బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్యాబుద్దులు నేర్పించి ఉన్నత ప్రయోజకులను చేయాలని, భారంగా భావించి చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేయడం బాల్య వివాహాల చట్టాల కింద నేరమవుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



రికార్డులను పరిశీలిస్తున్న పౌరసరఫరాల అధికారులు

ఊట్కూరు: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో వడ్డించాలని జిల్లా పౌరశాఖల అధికారి సుదర్శన్ కోరారు. శుక్రవారం మండలంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం వంటకాలు వండుతున్నారా? అని ఏజెన్సీ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం మధ్యాహ్నభోజనాన్ని విద్యార్థులకు అందించకుంటే చర్యలు తీసుకుంటామని నిర్వాహకులకు తెలిపారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎన్‌పోర్స్‌మెంట్ డీటీ కాలప్ప, హెచ్‌ఎం కుసుమ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



డీఈఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

నారాయణపేట రూరల్ : ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నభోజన పథకంలో వంట చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పి వెంకటేష్ డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై శుక్రవారం స్థానిక డీఈఓ కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేసి సమ్మె నోటీసు అందజేశారు. ఈ మేరకు.. వెంకటేష్ మాట్లాడుతూ.. కార్మికుల పెండింగ్ వేతనాలు, వంట పాత్రలు, కోడిగుడ్లు, సిలిండర్లు, ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. అదేవిధంగా పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, పెన్షన్, యూనిఫాం ఇవ్వాలని, గుర్తింపు కార్డులు అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ, మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా వెంటనే దాన్ని అమల్లోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న, నాయకులు జమీర్, లక్ష్మి, చిన్న సాయమ్మ, భీమమ్మ, పెద్ద సాయమ్మ, రాములమ్మ, అనంతమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి



పాఠశాలను సందర్శించిన హెచ్‌ఎం కిషోర్

కృష్ణా: విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని కాంప్లెక్స్ హెచ్‌ఎం కిశోర్ ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చేలా చూడలాన్నారు. విద్యార్థుల హాజరు శాతాన్ని ఎఫ్‌ఆర్‌ఎస్‌లో నమోదు చేయాలన్నారు. మధ్యాహ్నం భోజనం నాణ్యతంగా ఉండే విధంగా చూడాలని వంట ఏజెన్సిలకు సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో సీఆర్‌పీ అమీన్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం తాయప్ప, ఉపాధ్యాయులు దేవేంద్రమ్మ, తస్లీమాబేగం ఉన్నారు.

బహుమతుల అందజేత



నారాయణపేట రూరల్: దేశ భవిష్యత్‌కు, రక్షణలో యువతే పట్టుకొమ్మలాంటి వారని రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, లయన్ సుదర్శన్రెడ్డి అన్నారు. పట్టణంలోని సీఎన్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వరల్డ్ యూత్ డే కార్యక్రమాన్ని లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు.. విద్యార్థులు, ఎన్‌సీసీ క్యాడెట్లకు సమాజంలో యువత పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు. లయన్స్ క్లబ్ సభ్యులు లిఖీ రఘుబాబు, మహేష్, రామాంజనేయులు, మెర్సీ వసంత పాల్గొన్నారు.

నాటిన మొక్కలను సంరక్షించాలి..



కొబ్బరి మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు

మద్దూరు: ప్రతి విద్యార్థి తమ పుట్టిన రోజులు, మీ తల్లిదండ్రులకు అత్యంత ఇష్టమైన రోజుల్లో ఒక మొక్క నాటి వాటిని సంరక్షించాలని నిడ్జింత ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఆంజనేయులు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు కొబ్బరి చెట్లు నాటారు. ప్రతి విద్యార్థి మొక్కలు నాటి, వాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లాజర్, శ్రీనివాస్, విజయ్, దేవేంద్రప్ప, సుజాత, భీంసేన్, ఆనందం, కతలప్ప పాల్గొన్నారు.

పాత పెన్షన్ పునరుద్ధరించాలి

ఊట్కూరు: కాంగ్రెస్ ప్రజాపాలనలో ఉద్యోగులకు పాత పెన్షన్ పునరుద్ధరణ చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మౌలాలి డిమాండ్ చేశారు. శుక్రవారం పులిమామిడి పాఠశాలలో బ్లాక్‌డేలో భాగంగా ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ.. 2014 ఆగస్టు 23న జీఎంఎస్ 28 ద్వారా గత ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని కొనసాగిస్తామని అగ్రిమెంట్ చేసుకుందని, ఆగస్టు 23ను ఉద్యోగులు బ్లాక్‌డేగా పాటిస్తున్నారని ఆయన తెలిపారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణ, రాములు, విజయలక్ష్మి, వెంకటేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ



సరుకు అందిస్తున్న గామా ఫౌండేషన్ ప్రతినిధులు

నర్వ: గామా ఫౌండేషన్, చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ జిల్లా కో–ఆర్డినేటర్ జీవన్ మాట్లాడుతూ.. ఫౌండేషన్ ఎండీ దుర్గారావు సూచన మేరకు నిరుపేదలకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశామన్నారు. ఈ పంపిణీ కార్యక్రమం జిల్లాలోని మరి కొన్ని ప్రాంతాల్లో చేపట్టేందుకు ప్రణాళిక చేపట్టామన్నారు. కో–ఆర్డినేటర్ జీవన్, గోపాల్, ఫౌండేషన్ సభ్యులు రాంజీ, మాదిరెడ్డి సుజాత, యనుముల భారతి, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

చట్టపరమైన చర్యలు తీసుకుంటాం



గ్రామస్తులతో మాట్లాడుతున్న డీఎస్పీ లింగయ్య

కృష్ణా: మండలంలోని ముడుమాల్‌లో గత ఆదివారం జరిగిన పెళ్లి విషయంలో దళితులకు, ఆలయ పూజారికి జరిగిన వివాదంలో నమోదైన అట్రాసిటీ కేసుపై శుక్రవారం డీఎస్పీ లింగయ్య, స్థానిక ఎస్ఐ ఎండీ నవీద్‌తో కలిసి విచారణ చేపట్టారు. ఈ మేరకు.. గ్రామస్తులతో ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు ఉన్నారు.

ఉద్యోగ రీత్యా బదిలీలు సహజం



సన్మానిస్తున్న ఫర్టిలైజర్ డీలర్లు

మరికల్: మండల రైతులకు తాము చేసిన సేవలు మరవలేమని ఉద్యోగ రిత్య బదిలీలు సహజమని ఏఓలు శివకుమార్, ప్రదీప్‌కుమార్ అన్నారు. స్థానిక రైతువేదికలో శుక్రవారం సన్మాన సమావేశం ఏర్పాటు చేశారు. మరికల్ ఏఓ కొకుంట్లకు, దామరగిద్ద ఏఓ రాజాపూర్‌కు, కన్మనూర్ ఏఈఓగా పనిచేస్తున్న అనిత ఉంద్యాల, పెద్దచింతకుంట ఏఈఓగా ఉన్న భరద్వాజ్ కొండాపూర్‌కు బదిలీ కావడంతో వీరిని రైతులు, ఫర్టిలైజర్ డీలర్లు సన్మానించారు. కార్యక్రమంలో ఫర్టిలైజర్ అసోయేషన్ డీలర్లు, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక



నర్వ: రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సౌత్‌జోన్ పోటీలకు మండలంలోని పాథర్చేడ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికై నట్లు జీహెచ్‌ఎం కృష్ణ తెలిపారు. మండల స్థాయిలో 2 కిమీ రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పోటీలలో విజేతలుగా నిలిచారన్నారు. ఇందులో విజేతలుగా నిలిచిన వీరు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై నట్లు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటీ గోపాలం ద్వారా సమాచారం అందించారన్నారు. వీరు వచ్చే నెల 13 నుంచి 15వరకు నిజామాబాద్‌లో నిర్వహించే పోటీలలో పాల్గొంటారన్నారు. పీడీ విష్ణువర్ధన్, ఉపాధ్యాయులు సదన్‌రావు అభినందించారు.

పరిశోధనలపై ఆసక్తి పెరగాలి



కోస్గిలో చంద్రయాన్–3 నమూనాలతో విద్యార్థుల ప్రదర్శన



నారాయణపేటలో..

నారాయణపేట రూరల్: మండలంలోని జాజాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా విద్యార్థులు చంద్రయాన్3 ఆకారంలో నిల్చుని మైదానాన్ని అలంకరించారు. ఈ మేరకు.. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి, చంద్రయన్3 ప్రయోగం విద్యార్థులకు టీవీలలో చూపించారు. అనంతరం పాఠశాల జీహెచ్‌ఎం భారతి, జిల్లా సైన్స్ అధికారి హెచ్ భానుప్రకాష్ మాట్లాడుతూ.. బాల్యదశ నుంచే విద్యార్థుల్లో పరిశోధనలపై ఆసక్తి పెరిగేలా బోధన అభ్యసన ప్రక్రియలు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే పట్టణంలోని హంస వాహిని ఉన్నత పాఠశాలలో జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఆయా కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్, సైన్స్ టీచర్ నమ్రత, టీచర్లు శ్రీనివాస్, నర్సింహులు, తిరుపతి, రేవతి, భారతి, నిర్మల, శశిరేఖ, మధుసూదన్‌రావు, నర్సింహ పాల్గొన్నారు.

కోస్గి: బాల్యదశ నుంచే విద్యార్థుల్లో పరిశోధనలపై ఆసక్తి పెరిగేలా బోధన అభ్యసన ప్రక్రియలు కొనసాగాల్సిన అవసరం ఉందని ఇన్‌చార్జి హెచ్‌ఎం సిద్ధి రాములు అన్నారు. శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని మీర్జాపూర్ జెడ్పీ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు చంద్రయాన్–3 విజయాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ.. ఇస్రో సాధించిన ఘనత ప్రపంచ స్థాయిలో భారత దేశానికి ఎంతో పేరు తెచ్చిందన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన చిత్ర లేఖనం, క్విజ్ పోటీలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ మేరకు.. విద్యార్థులు చేసిన ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ధన్వాడ: విద్యార్థులు వారి పాఠశాల స్థాయి నుంచే పరిశోధనలలో భాగస్వాములు కావాలని ప్రిన్సిపాల్ రాజారాం అన్నారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా మండలంలోని కొండాపూర్ గిరిజన గురుకుల పాఠశాలతోకలిసి సైన్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈమేరకు.. ఆయన మాట్లాడుతూ.. భారతదేశ గర్వించదగేలా రాబోయే రోజుల్లో అంతరిక్ష పరిశోధనలలో మన దేశం చాలా పురోగతిని సాధిస్తుందన్నారు. విద్యార్థులు సైతం అంతరిక్ష స్థాయిలో నిర్వహించే పరిశోధనలలో పాల్గొనేలా వారి వ్యూహాలు ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సాంబ్యనాయక్, రాజా శ్రీనాథ్‌రెబ్బా, సంతోష్‌నాయక్, శ్రీధర్‌గౌడ్, అనిల్‌సింగ్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: మండలంలోని రెనివట్ల ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఇస్రో పాత్ర అనే అంశంపై వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడారు.. దేశం అంతరిక్షంలో సాధించిన విజయాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ మేరకు.. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఈ మేరకు.. పాఠశాల ఆవరణలో చంద్రయాన్–3 విజయానికి కృషి చేసిన శాస్త్రవేత్తల కృషిని కొనియాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గణేష్‌సింగ్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, రాజన్న, నర్మద, భాగ్యమ్మ, శివాజీ, సీఆర్‌పీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేటలో..



రెనివట్ల పాఠశాలలో ..



కృష్ణాలో..



కొండాపూర్ గురుకులంలో..

దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



రాస్తారోకో చేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

నారాయణపేట రూరల్: మండలంలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన వ్యక్తిపై దాడిచేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ నాగరాజ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తాలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలోని జిలాల్‌పూర్‌కు చెందిన ముదిరాజ్ బిడ్డ రామలింగప్పకు 13ఎకరాల పొలం ఉంది. గత 35 సంవత్సరాల క్రితం ఈ భూమిని అదే గ్రామానికి చెందిన అనంతరెడ్డి నుంచి విక్రయించారు. అయితే ఈ భూమి తమదంటూ కర్ణాటక కోర్టును ఆశ్రయించారు. 12ఏళ్లుగా కొనసాగుతున్న పేషీలు ఇటీవల ముగిసి రామలింగప్పకు అనుకూలంగా తీర్పు వచ్చింది. దీన్ని జీర్ణించుకోలేని అనంతరెడ్డి కుటుంబ సభ్యులు గురువారం ఉదయం పొలం వద్ద వాగ్వివాదానికి దిగారు. సాయంత్రం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉన్న రామలింగప్పను అనంతరెడ్డి కుటుంబ సభ్యులు దాడికి దిగారు. తీవ్రంగా కొట్టడంతో ఆయన అపస్మారక స్థితికి చేరుకున్నాడు. విషయం తెలిసిన పలువురు బోయ కులస్తులు విడిపించి ఆస్పత్రికి తరలించారు. దీంతో ముదిరాజ్ వర్గంపై రెడ్డిలు దాడులు చేయడం సరికాదని, నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. కాంత్ కుమార్, వెంకటయ్య, లక్ష్మీకాంత్, నరసింహులు, రాము, చంద్రు, కథల్, మల్లేష్, రాజేష్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఉత్సవాలు

మరికల్: మండలంలోని జిన్నారం శివారులోని ఉన్న ఆంజనేయ స్వామి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు బాల్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. మరికల్ నుంచి ఊరేగింపుగా ఆదిహన్మన్న విగ్రహాన్ని తీసుకెళ్లి రథోత్సవ కార్యక్రమం నిర్వహించిన అనంతరం జాతర ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. అలాగే ఉత్సవాలకు వివిధ గ్రామాల నుంచి వచ్చే భక్తులకు ఆలయ ఆవరణలో ప్రత్యేక వసతులు ఏర్పాటుచేశామన్నారు.